ప్రసన్నకథ

# అహింసానందులు

అహింసానంద స్వామి ధ్యాన మగ్నులై వున్నారు. ఆశ్రమంలోని పెంపుడు పిల్లి ఒక్క గంతులో కిటికీలోకి ఎగిరింది. పొందికగా కూర్చుని పలకరించింది. మ్యావ్,

స్వామి కళ్ళుతెరిచేరు. తమ శిష్యుడొకరు తెచ్చితమ ఎదుట వుంచిన పాల గిన్నె మీదనే పిల్లి కళ్ళుండడంగమనించి మంద హాసంచేశారు.

"అవి నీకు కాదురా!" పిల్లి అర్థం అయినట్లే 'మ్యావ్' అని కిటికీ నుంచి క్రిందికి వురికి అంతదూరాన సర్దుకొని. స్వామి ముఖం వంక చూసి కళ్ళు చికిలించింది. నేనూ ఎరుగుదు నన్నట్లు 'మ్యావ్' అంది మళ్ళీ స్వామి ముఖాన మందహాసం మాయలేదు. మనస్సుకి ఏకాగ్రతా" కుదరలేదు.

"సాత్వికాహారం తప్పమేము ముట్టం" పిల్లి స్వామి ముఖంవంక చూస్తూ, ఆయన వుపదేశం శ్రద్ధగా వినేందుకు రెండడుగులు ముందుకు వేసి, వినయంగా కూర్చుని 'మ్యావ్' అంది. 'చెప్పండి.'

అహింసానందులు తమకు పాలు తెచ్చి ఇచ్చిన భక్తుని శ్రద్ధను గురించీ, ఎలకల్ని ఉడతల్ని పట్టి తినగల పిల్లికి ఆపాలు అవసరం లేక పోవడం గురించీ సరళమైన మాటల్లో జ్ఞానబోధ చేస్తున్నారు.

ఆ బోధాసక్తితో, పిల్లి మరో రెండడుగుల దగ్గరకు వచ్చి కూర్చుంది. 'మ్యావ్'

పాలగిన్నె తమకున్నా పిల్లికీ అందుబాటులో వున్నట్లు స్వామి గుర్తించారు.

"అవి నీకు వుపయోగపడవు చెప్పురా"

"చిత్తం- 'మ్యావ్.'"

పిల్లి ఒక్కమారులేచి, గిన్నెలోకి తొంగి చూసి, మళ్ళీ స్వామి ముఖం చూపింది.

"మ్యావ్—" 'మంచి పాలేనంటారా?' అని అడిగినట్లుంది.

"ఇతరుల సొత్తు ముట్టడం పాపంరా"

'మ్యావ్', అలాగాండి."

పిల్లి దానిని కాలితో ముట్టుకోకుండా పాలు మాత్రం తాగేసి తల ఎత్తి చూసి "మ్యావ్" అంది "బాగున్నాయి స్వామీ. పాలు మంచివే" అని అంగీకారం తెలిపింది.

"నువ్వు చేసిన పనికి నరకం ప్రాప్తిస్తుందిరా" అన్నారు. స్వామి నీరసంగా. ఒక్క ప్రాణిని పాపం నుంచి రక్షించలేక పోయినందుకు వారికి చాల అనుతాపం కలుగుతూంది.

పాలు తాగేసిన పిల్లి ఒక్క మారు ఒళ్ళు విరుచుకొని, నీలిగి, కిటికీలోకి గెంతింది."

"మ్యావ్— స్వామీ మళ్ళీ దర్శనం చేసుకుంటా".

---

౧ వ పేజీ తరువాయి

తాత్విక దృష్టి లేకపోవడంవల్ల కూడా జీవిత సత్యాన్ని గ్రహించలేక పోతున్నారు.

వస్తువులో బలహీనతవల్ల శిల్పం దెబ్బ తినడం చాలా కథల్లో కనిపిస్తుంది శిల్పం బాగుండి వస్తువు దెబ్బ తినవచ్చునేమోగాని వస్తువులో లోపం వుంటే మాత్రం అది శిల్పంలో బయటపడిపోతుంది.

ఈనాడు ఎక్కువగా వస్తున్న కథల్లో విషయ స్పష్టత లేకపోవడంవల్ల, జీవిత వాస్తవికత ప్రతిబింబించక పోవడంవల్ల, భావనాశక్తి లోపించడంవల్ల, శిల్పం దెబ్బ తినడంవల్ల ఎంతో పేలవంగా వుంటున్నాయి.